ఎలుగెత్తి చాటేలా ఎల్కతుర్తి సభ

బీఆర్ఎస్ 25 ఏండ్ల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే రజతోత్సవ సభకు ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. సభా ప్రాంగణానికి చేరుకునే పార్టీ శ్రేణులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ప్రాంగణమంతా చదును ప్రక్రియ పూర్తయ్యింది. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో పాటు పార్టీ సీనియర్ నేతలు సభాస్థలిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సూచనలు చేస్తున్నారు. ఇక సభాప్రాంగణాన్ని తిలకించేందుకు ఇప్పటినుంచే పెద్ద సంఖ్యలో నాయకులు, యువకులు తరలివస్తున్నారు. వేదిక వద్ద తమ ఫోన్లలో సెల్ఫీలు దిగుతూ సంబురపడుతున్నారు.

కాంగ్రెస్‌కు ప్రజలే తగిన బుద్ధిచెప్తరు

- ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ నాయకులు

కాశీబుగ్గ, ఏప్రిల్ 23 : కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు ప్రచారం చేసి గద్దె నెక్కిందని, తొందరలోనే ప్రజలు తగిన బుద్ధిచెప్తారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం వరంగల్‌లోని 3వ డివిజన్ ఆరెపల్లిలో కాంగ్రెస్, బీజేపీ, సీపీఐలకు చెందిన పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీ కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. సర్కార్‌పై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని, పెద్ద ఎత్తున ఆందోళన చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ విజయం తథ్యమని జోస్యం చెప్పారు. కాంగ్రెస్‌తో అభివృద్ధి శూన్యమని, మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల్లో పాలుపంచుకుంటానని భరోసా ఇచ్చారు.

సభను విజయవంతం చేయాలి: పట్నం నరేందర్‌రెడ్డి

కోస్గి, ఏప్రిల్ 23 : ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం గుండుమాల్ మండలకేంద్రంలో కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించే రజతోత్సవ సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లిలో ఎడ్లబండ్లకు స్వాగతం పలికి రైతులతో కలిసి నినాదాలు చేస్తున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

30 గంటల్లో 60 కిలోమీటర్లు!

- ఎల్కతుర్తి సభకు సాగుతున్న ఎడ్లబండ్ల యాత్ర
- కోలాటాలతో ఊరూరా అపూర్వ స్వాగతాలు
- దంతాలపల్లిలో స్వాగతం పలికిన సత్యవతిరాథోడ్

దంతాలపల్లి/ సూర్యాపేట, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మంగళవారం సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయం వద్ద ప్రారంభమైన రైతుల ఎడ్లబండ్ల యాత్రకు ఊరూరా అపూర్వ స్వాగతం లభిస్తున్నది. ఆయా గ్రామాల్లో రైతులు, బీఆర్ఎస్ శ్రేణులతో పాటు మహిళలు పెద్ద ఎత్తున కోలాటాలు వేస్తూ స్వాగతం పలుకుతుండడం విశేషం. బుధవారం రాత్రికి మహబూబాబాద్ జిల్లా తొర్రూరుకు చేరుకుంది. తొలి రోజు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ర్యాలీని ప్రారంభించగా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని మద్దిరాలకు చేరుకొని అక్కడే రాత్రి బసచేశారు. మద్దిరాలలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఎడ్లబండ్లకు స్వాగతం పలికారు. బుధవారం దంతాలపల్లికి చేరుకోగా మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎడ్లబండిలో మాజీ మంత్రి కొంతదూరం ప్రయాణించారు.

కుంభమేళా తరహాలో రజతోత్సవం

- దేశంలోనే చరిత్రాత్మకం కాబోతుంది
- కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటే
- 8 ప్లస్ 8 ఉన్నా తెచ్చింది సున్నా
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పక్కన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్, దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు

పెద్దపల్లి, ఏప్రిల్ 23(నమస్తే తెలంగాణ): కుంభమేళా తరహాలో తెలంగాణలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించనున్నదని, ఇది యావత్ భారత దేశంలోనే చరిత్రాత్మకం కానున్నదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. తెలంగాణ పల్లెపల్లె నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి మహా కుంభమేళా తరహాలో విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో విలేకరులతో ఆమె మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించిందని, పెద్దపల్లి జిల్లా బొగ్గు గనులకు నిలయమని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో సింగరేణి సమ్మె చేస్తూ తట్టా, చెమ్మాస్ కింద పడేస్తేనే ఢిల్లీకి ఉద్యమ సెగ తగిలిందని గుర్తుచేశారు. 25 ఏండ్లుగా నిలబడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. తెలంగాణలోని ప్రతి పల్లె, ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తితో బీఆర్ఎస్ పార్టీ పెనవేసుకున్నదని పేర్కొన్నారు. ఒకప్పుడు అవహేళన చేసిన వాళ్లకు రక్షణగా గులాబీ జెండా ఉందని, పదేండ్లలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపి, గులాబీ జెండా ఎగిరిందని చెప్పారు. 25 ఏండ్ల చరిత్రను నేడు యావత్ తెలంగాణ గుర్తుచేసుకుంటున్నదని పేర్కొన్నారు. ఏడాది పాటు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు నిర్వహిస్తామని వెల్లడించారు. దేశ, రాష్ట్ర చరిత్రలోనే కుంభమేళా తరహాలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు పెద్దపల్లి జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే ప్రేమ ఉన్న ప్రతి ఒక్కరూ వరంగల్ సభకు రావాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో వడగండ్ల వానలు వచ్చినప్పుడు అప్పటి మంత్రులు ఆయా ప్రాంతాల్లో పంటలను పరిశీలించేవారని, ఇక్కడి పరిస్థితులను కేంద్రానికి వివరించి పెద్ద ఎత్తున పరిహారాన్ని తీసుకువచ్చారని గుర్తుచేశారు. కానీ, ఈ ప్రభుత్వంలో మాత్రం అలా లేదని, రైతులకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించేవారే లేరని మండిపడ్డారు. ఈ విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని దుయ్యబట్టారు.

రైతు సమస్యలపై శ్రీధర్‌బాబు ఎందుకు మాట్లాడరు?

రైతుల సమస్యలపై ఈ జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో అకాల వర్షాలు పడితే నష్టపరిహారం ఇచ్చామని, కాంగ్రెస్ సర్కారు ఎందుకు రైతులను పట్టించుకోదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు 'జై తెలంగాణ' అనని ముఖ్యమంత్రి, మంత్రులు పాలన సాగించడం ప్రజల దురదృష్టమని పేర్కొన్నారు. గురుకులాలను నాశనం చేసి విద్యార్థుల పొట్టకొడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో గురుకుల విద్యార్థులు ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కితే.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో నేడు 100 మందికి పైగా పిల్లలు పాడెక్కారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్, దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు, కార్పొరేషన్ మాజీ చైర్మన్ చిరుమళ్ల రాకేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, నాయకులు కౌశిక్ హరి, దాసరి ఉష, గంట రాములు, పసుల చరణ్, బండారి శ్రీనివాస్, ఉప్పు రాజ్‌కుమార్, బాలాజీరావు, పెంట రాజేశ్, తగరం శంకర్ లాల్, బొడ్డు రవీందర్, సంధ్యారెడ్డి, నారాయణదాసు మారుతి తదితరులు పాల్గొన్నారు.

పహల్గాం అమరులకు నివాళి..

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో అమరులైనవారికి ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశానికి ముందు నేతలంతా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు.

సింగరేణి కార్మికులు సైన్యంలా కదలాలి

ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎవ రజతోత్సవ సభకు సింగరేణి కార్మికులంతా సైన్యంలా కదిలి రావాలని ఎమ్మెల్సీ, టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడారు. సింగరేణిలో మళ్లీ టీబీజీకేఎస్ జెండా ఎగరేద్దామని కవిత పిలుపునిచ్చారు. యూనియన్‌లో ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉన్నదని, యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. సింగరేణిలో వచ్చే ఎన్నికల్లో 11 ఏరియాల్లో మళ్లీ టీబీజీకేఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. అందుకోసం సంసిద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, మాదాసు రాం మూర్తి, రాకేశ్, కౌశిక హరి, దాసరి ఉష, నూనె కొంరయ్య, పెంట రాజేశ్ పాల్గొన్నారు.

సమాధానం కొట్టు.. 'తులం బంగారం' పట్టు

- 'ఎక్స్'లో బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి క్విజ్
- కేసీఆర్-ఉద్యమంపై ప్రశ్నలు

హైదరాబాద్, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ): 'సరిగ్గా 23 ఏండ్ల కిందటి ఈ ఫొటో ఏ సందర్భంలోనిది? ఇక్కడ కేసీఆర్‌కి వచ్చిన ఆలోచన ఏంటి? ఆ ఆలోచనతో పుట్టిన పథకం పేరేమిటి? ఆ పథకం ద్వారా ఎన్ని కుటుంబాలకు లబ్ధి చేకూరింది?'.. అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి ఓ క్విజ్ నిర్వహించారు. ఆ ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పినవారికి 'తులం బంగారం' బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతాలో బుధవారం ఈ ఫొటోను ఆయన పోస్టు చేశారు. సరిగ్గా 23 ఏండ్ల క్రితం తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ ఒక పెండ్లికి వెళ్లారని, పెండ్లి కూతురిని ఆశీర్వదించారని తెలుపుతూ.. సంబంధిత ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వాలని నెటిజన్లను కోరారు.

జనరల్ బాడీ మీటింగ్

కేదార్‌నాథ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ (TBC No:451/82) వార్షిక సర్వసభ్య సమావేశం తేది. 11.05.2025న ఉ॥10.00గం॥లకు జింఖానా క్లబ్, కెబిఆర్ పార్క్ దగ్గర, జూబ్లీహిల్స్, హైదరాబాద్‌నందు జరుగుతుంది. కావున సభ్యులందరూ సమావేశానికి హాజరు కావలసిందిగా కోరుచున్నాము.

కె. శ్రీనివాసులు, పిఐసి ఛైర్మన్
కేదార్‌నాథ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లి., ఫోన్: 94404 98447

మహాసభకు తీసుకెళ్లండి

- కేసీఆర్‌కు సామాన్యుడి లేఖ



మిర్యాలగూడ(మాడ్గుల పల్లి), ఏప్రిల్ 23 : తమకు డబ్బు, మందు వద్దని, రజతోత్సవ మహాసభ చూసే భాగ్యం కల్పించాలని కోరుతూ నల్లగొండ జిల్లా మాడ్గుల పల్లి మండలం గుర్రప్పగూడెంకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కేసీఆర్‌కు లేఖ రాశారు. తమ గ్రామం నుంచి 200 మందిని తీసుకెళ్లే విధంగా రవాణా సౌకర్యం కల్పించాలని లేఖలో కోరాడు.

కేసీఆర్‌తోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు

- రజతోత్సవ సభ ప్రచారంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా, ఏప్రిల్ 23: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఏఎస్ రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటింటికీ సభ ఆహ్వాన పత్రికలను అందజేస్తూ, బొట్టుపెట్టి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రజలంతా బీఆర్ఎస్ పాలన రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు మేలు జరిగిందని తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి, బేతాల బాలరాజు, షేర్ మణెమ్మ, కుమారస్వామి, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం
1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068,
ఫోన్ నం.లు 040-29803086/3186, ఇ-మెయిల్ : ol.hyderabad@mca.gov.in

గౌరవనీయ తెలంగాణ ఉన్నత న్యాయస్థానంలో: హైదరాబాద్ వద్ద (ప్రారంభ అధికారపరిధి)
కంపెనీల చట్టం, 1956 విషయంలో
M/s. ఎన్సో సెక్యూటాక్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు) విషయంలో
కంపెనీ పిటిషన్ నం. 207/2011 & 45/2012
ఇ-వేలం ద్వారా అసెట్లు/ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన

గౌరవనీయ తెలంగాణ ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్ వద్ద C.A.No.37/2025 తేది: 21-02-2025 గల ఉత్తర్వులు ప్రకారం, కాగోరు కొనుగోలుదారులు నుండి "**ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదిక**"పై కంపెనీ (లిక్విడేషన్‌లో కలదు) యొక్క దిగువ అసెట్లు/ఆస్తులు అమ్మకానికి సంబంధించి ఇ-టెండర్లు కోరబడుచున్నవి.
అసెట్లు/ఆస్తులు, రిజర్వు ధర, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం యొక్క వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

అసెట్లు/ఆస్తుల యొక్క వివరణ	రిజర్వు ధర (రూ.లక్షలలో)	బయానా (EMD) (రూ.లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తం (రూ.)
హైదరాబాద్, సోమాజిగూడ, రాజ్‌భవన్ రోడ్ వద్ద గల 34.78 చదరపు గజాల అవిభాజ్య వాటాతో సర్వే నం.లు 14 మరియు 15లో మున్సిపల్ నం. 6-3-1091/13 నుండి 15 ప్రాంగణంలోని 1వ అంతస్తుపై ఏరియా 1252 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతం & పార్కింగ్‌తో సహా) అమృత విల్లాలోని ఫ్లాట్ నం.121 మరియు చరాస్తులు అంటే ఆఫీసు ఫర్నీచర్, కంప్యూటర్లు & ప్రింటర్లు, సిసిటీవీ నిఘా కెమారాలు, కరెన్సీ లెక్కింపు యంత్రాలు మరియు ఇతర పరికరాలు, విడి భాగాలు మొదలైనవి. వాల్యూయేషన్ రిపోర్ట్ ప్రకారం మరియు మోటార్ వాహనాలు (రెండు కార్లు - 2006 సంవత్సరంలో రిజిస్టరైన టాటా ఇండికా & 2004 సంవత్సరంలో రిజిస్టరైన మారుతి ఓమ్ని & 2004 సంవత్సరంలో రిజిస్టరైన ఒక ఎల్ఎంఎల్ వెస్పా)	70.78	7.08 (నాన్ ఇంటరెస్ట్ బేరింగ్)	30,000/-

గమనిక:
i) 15-05-2025 & 16-05-2025 తేదీలలో ఉ. 11.00 గం. నుండి సా. 5.00 గం.మధ్య పై అసెట్లు/ఆస్తులను తనిఖీ చేసుకోవచ్చు.
ii) ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు టెండరుదారులు **అఫీషియల్ లిక్విడేటర్ అకౌంట్** అనగా **"EMD ACCOUNT"**, **కరెంట్ అకౌంట్ No.0207002100146966**, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ట్రూప్ బజార్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్, **IFS కోడ్: PUNB0020700**లో RTGS/NEFT విధానం ద్వారా **రూ. 2,000/- (రూపాయలు రెండు వేలు మాత్రమే)** ప్రతి లాట్‌కి వాపసు ఇవ్వబడిని మరియు సర్టుబాటు చేయబడని ఇ-వేలం పార్టిసిపేషన్ రుసుము మరియు పైన తెలిపిన **బయానా మొత్తం (వడ్డీ లేదు)** చెల్లింపాల్సి వుంటుంది. పార్టిసిపేషన్ రుసుము మరియు బయానా మొత్తం డిపాజిట్ చేయుటకు ఆఖరి తేది **26-05-2025న సా. 4.00 గం. వరకు.** మరియు మద్దతు డాక్యుమెంట్లుతో పాటు ఆన్‌లైన్ ఆఫర్ /బిడ్ ఫారం దాఖలు చేయుటకు ఆఖరి తేది **27-05-2025న సా. 4.00 గం.వరకు.**
iii) టెండరుదార్లు వెబ్‌సైట్: **https://ol.auctiontiger.net** ద్వారా తమ ఆన్‌లైన్ ఆఫర్ దాఖలు చేయాలి. అఫీషియల్ లిక్విడేటర్ వారు ఇంటర్నెట్ కనెక్టివిటీ సమస్య, నెట్‌వర్క్ సమస్య, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మరియు అటువంటి ఇతర కారణాలకు బాధ్యత వహించరు.
iv) ఇ-వేలం గురించి వివరాలు/ సహాయం/విధానం/ఆన్‌లైన్ శిక్షణ కొరకు కాగోరు బిడ్డర్లు **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (అక్షన్ టైగర్)** కస్టమర్ కేర్ నంబర్‌పై సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవచ్చును. **మొబైల్ నం. +91 9722778828.**
v) పై ఆస్తుల/ అసెట్ల ఇ-వేలం/ బిడ్డింగ్ అర్హత గల బిడ్డర్ల మధ్య ఆన్‌లైన్ ఇంటర్-సె-బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును. సదరు బిడ్డర్లు "బిడ్ ఇంక్రిమెంట్ అమౌంట్" ద్వారా వారి ఆఫర్‌ను పెంచవచ్చును.
vi) ఇ-వేలం వెబ్‌సైట్ **https://ol.auctiontiger.net** ద్వారా ఇ-వేలం అమ్మకం పూర్తి అయ్యేముందు చివరి నిమిషంలో బిడ్ వేయబడితే ప్రతిసారీ 10 నిమిషాల ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్‌తో **29-05-2025న ఉ. 11.30 గం. నుండి మ. 2.30 గం.** మధ్య నిర్వహించబడుతుంది.
vii) అమ్మకం గౌరవనీయ తెలంగాణ ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్ యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది. అఫీషియల్ లిక్విడేటర్ మరియు గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం ఎటువంటి కారణాలు తెలుపకుండా ఏదైనా ఆఫర్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు వారి హక్కులు కలిగి ఉన్నారు.
viii)కంపెనీ (లిక్విడేషన్‌లో కలదు) విషయంలో ఆసక్తి కలిగిన సెక్యూర్డ్ క్రెడిటార్స్/ అన్‌సెక్యూర్డ్ & ప్రిఫరెన్షియల్ క్రెడిటార్స్/కంట్రిబ్యూటర్స్/ఎక్స్-డైరెక్టర్స్/కేంద్ర & రాష్ట్ర ప్రభుత్వ అథారిటీలు, గవర్నమెంట్/సెమి గవర్నమెంట్/స్థానిక సంస్థలు మరియు అన్ని ఇతర పార్టీలకు నోటీసుగా ఈ అమ్మకం ప్రకటనను పరిగణించవలెను.
ix) కాగోరు కొనుగోలుదారు ప్రతిపాదిత ఇ-వేలంలో పాల్గొనుటకు ముందు ఏవైనా అవసరమైన వాటికి సంబంధించి తమకుతాము పూర్తిగా సంతృప్తి పడేందుకు ప్రకటన తేది నుండి పైన తెలిపిన తనిఖీ తేది వరకు ఏదైనా పని రోజున **మ. 2.00 గం. నుండి మ. 3.00 గం.**మధ్య అఫీషియల్ లిక్విడేటర్, హైదరాబాద్ వారి కార్యాలయాన్ని దర్శించి సంబంధిత ఆస్తి డాక్యుమెంట్లను పరిశీలించుకోవచ్చు మరియు రెవెన్యూ/సంబంధిత అథారిటీల నుండి నేరుగా సంబంధిత రెవెన్యూ రికార్డులు/లొకేషన్ మ్యాప్ కూడా పరిశీలించుకోవచ్చు. భవిష్యత్‌లో దీనికి సంబంధించి ఏదైనా అభ్యంతరం ఉంటే, దానిని అఫీషియల్ లిక్విడేటర్ పరిగణించజాలరు.
x) **అమ్మకం నియమ నిబంధనలతోపాటు** పై ఇ-వేలం యొక్క ఇతర వివరాలు వెబ్‌సైట్ **https://ol.auctiontiger.net**లో లభిస్తాయి.
xi) పై నియమ నిబంధనలను ఏ సమయంలోనైనా గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం/ అఫీషియల్ లిక్విడేటర్ ద్వారా సడలించవచ్చును/ రద్దు చేయవచ్చును/తదుపరిగా పేర్కొనవచ్చును.

తేది: 21-04-2025
ప్రదేశం: హైదరాబాద్

సం/-
(U.K.సాహూ, ICLS)
అఫీషియల్ లిక్విడేటర్,
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్

ఆర్టీసీ కార్మికులారా.. సభకు కదలండి!

ఉమ్మడి రాష్ట్రంలో కష్టాల్లో ఉన్న ఆర్టీసీని ఆదుకున్నది కేసీఆరే.. ఆర్టీసీ చరిత్రలోనే 44% ఫిట్‌మెంట్ ఇచ్చిన ఘనత ఆయనదే

- బూటకపు మాటలతోనే పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ సర్కారు
- టీఎంయూ వైస్ చైర్మన్, ఆర్టీసీ జేఏసీ నాయకుడు థామస్‌రెడ్డి

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ): దగా పడ్డ తెలంగాణను ఉమ్మడి పాలకుల కబంధహస్తాల నుంచి విడిపించి.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది బీఆర్ఎస్సేనని టీఎంయూ వైస్ చైర్మన్, ఆర్టీసీ జేఏసీ నాయకుడు థామస్‌రెడ్డి తెలిపారు. వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను పురస్కరించుకుని 'నమస్తే తెలంగాణ'తో ఆయన పలు విషయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా థామస్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాకారం కలగా ఉన్ననాడు రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించారని తెలిపారు. స్వరాష్ట్రం కోసం బీఆర్ఎస్ ఎన్నో వీరోచిత పోరాటాలు చేసిందని, దానికి ప్రజలే సాక్ష్యమని స్పష్టం చేశారు. కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ వచ్చేదే కాదని కుండబద్దలు కొట్టారు. పార్టీ ఆవిర్భావం సమయంలో ఎన్నో అవమానాలు, బెదిరింపులు, కేసులను ఎదుర్కొని, వెనకడుగు వేయకుండా తెలంగాణ కోసం కేసీఆర్ నిలబడ్డారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ సకల జనులను ఒక్క తాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని నడిపించారని వివరించారు. తెలంగాణ కల సాకారమయ్యాక రెండు పర్యాయాలు సీఎంగా ఉన్న కేసీఆర్.. నీళ్లు, నిధులు, నియామకాలు సహా అన్నింటా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారని తెలిపారు. ఆర్టీసీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగులకు 44 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి పాలనలో కష్టాల్లో ఉన్న ఆర్టీసీని ఆధునీకరించి, ఆదుకున్నారని వివరించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియకు బాటలు వేసింది కూడా కేసీఆరేనని గుర్తుచేశారు. కాంగ్రెస్ సర్కారు ఆర్టీసీ కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని ఆరోపించారు. బూటకపు మాటలతో కాంగ్రెస్ పబ్బం గడుపుతున్నదని విమర్శించారు. మళ్లీ కేసీఆర్ పాలన వస్తేనే ఆర్టీసీ బాగుపడుతుందని తెలిపారు.

రజతోత్సవ సభకు కదులుదాం

తెలంగాణ అభివృద్ధిని ఆకాంక్షించే ఆర్టీసీ కార్మికులందరూ వరంగల్‌లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలు, సిద్ధాంతాలను పక్కనపెట్టాలని, 60 ఏండ్ల తెలంగాణ కలను సాకారం చేసిన బీఆర్ఎస్ వ్యవస్థాపక దినోత్సవానికి వెళ్లడం గౌరవంగా భావించాలని థామస్‌రెడ్డి తెలిపారు.